# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న పోట్ల



**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

పాల్వంచ పట్టణంలోని సి కాలనీలోని కేటీపీఎస్ సిఇ బాబు మాతృమూర్తి కుందురి నాగేంద్రమ్మ దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ టి పి సి సి ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పోట్ల నాగేశ్వరరావుతో పాటు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, కొత్తగూడెం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం రాజశేఖర్, ఓబీసీ సెల్ జిల్లా నాయకులు అల్లాడి నరసింహారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఏలూరి రాందాస్, పాల్వంచ మండల అధ్యక్షుడు జమ్ముల రాజశేఖర్, పాల్వంచ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు హెచ్ మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా పాటిల్ వసంత్

**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన ప్రధాన న్యాయమూర్తిగా పాటిల్ వసంత్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు 41 మంది జిల్లా న్యాయమూర్తులు బదిలీ విషయం పాఠకులకు విదితమే. మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి ఎం. శ్యాం శ్రీ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి జి.భానుమతి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఆడెపు నీరజ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, మొదటి అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కాసరగడ్డ దీప, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్, ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సంతోష్ లాల్ సాహు, క్రీడా కార్యదర్శి పిట్టల రామారావు, మహిళ ప్రతినిధి, ఎగ్జిక్యూటివ్ కమీటీ సభ్యులు జి.కె.అన్నపూర్ణ, జి.వి. హరి ప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఏపూరి బాబురావు, సీనియర్ న్యాయవాదులు వట్టికొండ సురేష్ బాబు, పలివెల గణేష్ బాబు, జె.శివరాం ప్రసాద్, అనుబ్రోలు రామ్ ప్రసాద రావు, జీవీకే మనోహర్ రావు, రావి విజయకుమార్, వై. ఉదయ భాస్కరరావు, పట్టుపల్లి నిరంజన్ రావు, భాగం మాధవరావు, జిల్లా అర్.టి.సి. స్టాండింగ్ కౌన్సిల్ మెండు రాజమల్లు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అనితా వాని, హరి నారాయణ రెడ్డి, మల్లికార్జున్, న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రామిశెట్టి రమేష్, జిల్లా కోర్టు లీగల్ సర్వీసెస్ సిబ్బంది తదితరులు స్వాగతం పలికారు.

## విధుల పట్ల అలసత్వం చూపే

# అధికారులపై చర్యలు తప్పవు

- ఇకపై అన్ని ఏరియాల్లో ఆకస్మిక తనిఖీలు చేస్తా
- పర్సనల్ విభాగంలో ఒక్క కేసు కూడా పెండింగ్‌లో ఉండకూడదు
- ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత మెరుగవ్వాలి
- అన్ని ఏరియాలో జనరల్ మేనేజర్లు, పర్సనల్ అధికారులతో డైరెక్టర్ ఎన్.బలరామ్ సమీక్ష



**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో ఉన్న పర్సనల్ విభాగంలో కార్మికులకు సంబంధించి ఏ ఒక్క ఫైలు కూడా పెండింగ్ లో ఉంచరాదని, జీరో పెండెన్సీ విధానం తక్షణమే ఆచరణలో పెట్టాలని, సమస్యల పరిష్కారం పట్ల అలసత్వం నిర్లక్ష్యం చూపే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని సింగరేణి డైరెక్టర్ ఫైనాన్స్, పర్సనల్ ఎన్. బలరామ్ హెచ్చరించారు. త్వరలోనే తాను సింగరేణి వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. ఆయన బుధవారం సాయంత్రం అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, ఏరియాల పర్సనల్ విభాగం అధికారులు, కార్పొరేట్ పర్సనల్ అధికారులతో ఆ శాఖ పనితీరుపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. పలు ఏరియాలలో కార్మికుల వ్యక్తిగత, ఉద్యోగ పరమైన సమస్యల పై నివేదన, నివేదికల తయారీ, నోట్ ఫైల్స్ ప్రతిపాదన వంటి విషయాల్లో తీవ్ర జాప్యం ఉన్న విషయాన్ని గమనించిన ఆయన నెల రోజుల్లోపు అన్ని ఏరియాలోఒక్క పెండింగ్ ఫైల్ కూడా లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎటువంటి అక్రమాలు అవినీతి చర్యలకు ఎవరు పాల్పడిన సహించేది లేదన్నారు. ర్మిక సంక్షేమంలో భాగంగా ఉన్న క్యాంటీన్లను రెగ్యులర్ గా తనిఖీ చేస్తుండాలని నాణ్యమైన ఆహారం అందించాలని, క్యాంటీన్ ఆడిట్ తప్పనిసరిగా నిర్వహించాలని కోరారు. క్వార్టర్ల కేటాయింపుపై కౌన్సిలింగ్‌ను 15 రోజులకు ఒకసారి లేదా నెలకు ఒకసారి తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ సమయంలో పేర్లు పంపించేటప్పుడు కచ్చితంగా నిబంధనల ప్రకారం అన్ని రకాల డాక్యుమెంట్లు పరిశీలనలు జరిపి ప్రతిపాదించాలన్నారు. నామినేషన్ ఫారాలను పూర్తి చేయించడం, అన్ని ఏరియాల్లో కార్మికుల బ్యాంకు ఖాతాలను కార్పోరేట్ శాలరీ ప్యాకేజీగా మార్చేందుకు చొరవ తీసుకోవాలని, తద్వారా బ్యాంకులు అందించే ఇన్సూరెన్స్ స్కీమ్ వర్తిస్తుందన్నారు. ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించడానికి ఏరియాలో జనరల్ మేనేజర్లు చొరవ చూపాలన్నారు పర్సనల్ విభాగం పనితీరు బాగా ఉంటే సింగరేణికి మంచి పేరు వస్తుందనీ, కొందరి అలసత్వం వల్ల చెడ్డ పేరు రావడాన్ని ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలను అంశాల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ పర్సనల్స్ బసవయ్య, కుమార్రెడ్డి, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, ఏరియాలో పర్సనల్ ఉన్నతాధికారులు అధికారులు గనుల వెల్ఫేర్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సమస్యల

# పరిష్కారానికి కృషి

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- ఘనంగా తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 6వ జిల్లా మహాసభ



**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని పెద్దమ్మ తల్లి గుడి ప్రాంగణం నందు గల ఎస్సార్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం 6వ జిల్లా మహాసభ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందు గా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్ర ‸మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు.

గ్రామాలలో ఆపదలో ఉన్న ప్రజలకు గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేసి ఎంతో మంది పేద ప్రజల ప్రాణాలు కాపాడుతు న్నారని వారి సేవలను



కొనియాడారు. ప్రాణాలు కాపాడడానికి ప్రథమ చికిత్స ముఖ్యమని గ్రామీణ వైద్యులు పేదలకు గ్రామాలలో నిత్యం అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్యాలను ప్రాణాలు కాపాడుతు న్నారని వారి సేవలను కొని యాడారు. గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం తరపున శిక్షణ అందించి వారి సేవలను మెరుగుపరుస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో గ్రామీణ వైద్యులకు ప్రాధాన్యత కల్పిస్తున్నామ న్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం కేసీఆర్ వెంట గ్రామీణ వైద్యులు నడవాలన్నారు. గ్రామీణ వైద్యులకు అండగా ఉంటానన్నారు. మీ సమస్యలను సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌దృష్టికి తీసుకు వెళ్లి త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని తనని విధాలుగా ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా బాధ్యులు, ఆర్ఎంపీలు, పీఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయాలి

## కొత్తగూడెం ఏరియా జిఎంకి ఎండి రజాక్ వినతి



**శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)**

టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, సత్తుపల్లిలోని కార్మికుల, ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల పిల్లల కొరకు ప్రతి సంవత్సరం లాగా సమ్మర్ క్యాంప్‌ని ఏర్పాటు చేయాలని కొత్తగూడెం ఏరియా జిఎం ఎన్.సుధాకర రావుకి బుధవారము వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సంధర్భముగా కొత్తగూడెం ఏరియా జిఎం ఎన్.సుధాకర రావు కి గత ఏడాది లాగే ఈ సంవత్సరం కూడా వాలిబాల్, బాక్సింగ్, హాకీ, అథ్లెటిక్స్, ఫుట్ బాల్ ఆటలపై సమ్మర్ క్యాంప్ నందు కోచింగ్ ఇవ్వాలని తెలిపారు. దాని వలన వేసవి శెలవులలో పిల్లలు, ఎండాకాలం సద్వినియోగం చేసుకొని, వేరే వ్యసనాల జోలికి పోకుండా శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యం వంతంగా కావడానికి ఎంతో ఉపయోగపడుతుంది అని, అన్నీ పాటశాలలకు వేసవి సెలవులు ఇచ్చారు కనుక త్వరగా ఈ సమ్మర్ క్యాంప్‌ని రుద్రంపూర్, సత్తుపల్లి ప్రాంతం నందు ప్రారంబించాలని టిబిజికేఎస్ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ కొత్తగూడెం ఏరియా జిఎం ఎన్.సుధాకర రావును కోరారు.

# గూడెం వాసులకు గుడ్ న్యూస్

- ఈ నెల 30న మెగా హెల్త్ క్యాంపు
- వేదిక కానున్న ప్రముఖ శ్రీ కృష్ణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్
- అన్ని ల్యాబ్ పరీక్షలపై ప్రత్యేక రాయితీ
- ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోండి
- ప్రముఖ శ్రీ కృష్ణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ శైలేష్‌కుమార్ నడికుడి

శామ్, ఏప్రిల్26(కెరటం ప్రతినిధి)

**ఎముకల నొప్పులు.. కీళ్ల నొప్పులు.. మోకాళ్ల నొప్పులు.. మెడ నొప్పి.. ఒళ్లు నొప్పులు.. వంటి నొప్పులతో బాధపడుతున్నారా..!! అయితే ఇక ఈ సమస్యల గూర్చి చింతించకండి. ఈ వ్యాధులతో బాధపడుతున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులకు కొత్తగూడెం పట్టణంలోని విద్యానగర్**



**బైపాస్ రోడ్డులోని ప్రముఖ శ్రీ కృష్ణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ గుడ్ న్యూస్ ప్రకటించింది. ఈ నెల 30న ఎముకలకు, జ్వరం, దగ్గు, థైరాయిడ్, కొలెస్ట్రాల్ వంటి జబ్బులకు ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహించనున్నదని ప్రముఖ శ్రీ కృష్ణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ శైలేష్‌కుమార్ నడికుడి తెలిపారు.**

ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకట విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యానగర్, చుంచుపల్లి, లక్ష్మిదేవిపల్లి, రామవరం, చంద్రుగొండ, కొత్తగూడెం, పాల్వంచ, రామవరం, రుద్రంపూర్, సుజాతనగర్, జూలూరుపాడు, ఏన్కూర్, బూర్గంపాడు, తల్లాడ, ఇల్లందు, టేకులపల్లి, దమ్మపేట పరిసర ప్రాంతాలవారందరికి ఈ నెల ఏప్రిల్ 30న శ్రీ కృష్ణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్, బైపాస్ రోడ్, విద్యానగర్, కొత్తగూడెం నందు ఉచిత మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మెడికల్ క్యాంపు సందర్భంగా ఆర్థోపెడిక్ ఓపీ, జనరల్ ఫిజిషియన్ ఓపి, ఫిజియోథెరపీ ఓపి, బెడ్ ఛార్జీలు, బి.ఎం.డి (బలం,సాంద్రతను పరీక్షించుకోండి) ఉచితంగా పరీక్షించడం జరుగతుందని పేర్కొన్నారు. బిపి చెక్ అప్, షుగర్ చెక్ అప్, అన్ని ల్యాబ్ పరీక్షలపై( రక్తం, మూత్ర పరీక్షలు) 50శాతం వరకు తగ్గింపు, ఎక్స్ రేపై 30శాతం వరకు తగ్గింపు, ఫార్మసీపై 20శాతం వరకు తగ్గింపు ఇస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇతర వివరాలకు ఫోన్ నంబర్: 9581269278, 9989266574, 9704315001లకు సంప్రదించాలని ప్రముఖ శ్రీ కృష్ణ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ శైలేష్‌కుమార్ నడికుడి తెలియజేశారు.



## సీపీఆర్‌పై లైన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు అవగాహన

శామ్, ఏప్రిల్26(కెరటం ప్రతినిధి)

జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం అనుదీప్ దురిశెట్టి, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి జేవీఎల్ శిరీష ఆదేశాల ప్రకారం పెనగడప ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లైన్ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు గ్రామ పంచాయతీ కార్యాలయం రుద్రంపూర్ నందు సీపీఆర్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వైద్యాధికారి నేహా అంబ్రీన్ మాట్లాడుతూ ఎవరైనా స్పృహ కోల్పోయి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు ముందుగా వారికి హృదయ స్పందన, శ్వాశ, పల్స్ ఉన్నాయో లేదో గమనించి వారికి మాత్రమే సిపిఆర్ చేయాల్సి ఉంటుంది ముందుగా అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని ఒక చదునైన ప్రదేశంలో గాలి ఆడే విధంగా పడుకోబెట్టి వారికి సిపిఆర్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. సిపిఆర్ ఎలా చేయవలెనని, మానిక్యూర్ యంత్రాన్ని ఉపయోగించి చేసి చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల ఎంపీడీవో సకినాల రమేష్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, అదేవిధంగా ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, సిబ్బంది, రుద్రంపూర్ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ కార్యదర్శులు అంగన్వా,డి సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్, స్కూల్ టీచర్స్, రెవిన్యూ, లైన్ డిపార్ట్మెంట్, పీహెచ్‌సీ పెనగడప ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.







## కలెక్టర్, ఎస్పీతో విప్ రేగా భేటి

శామ్, ఏప్రిల్20(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రత్యేక సమావేశమయ్యారు. వారితో జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై, ఇతర మౌలిక వసతుల కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ జి.వినీత్‌తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు భేటీ అయ్యారు. ముఖ్యంగా భద్రాద్రి జిల్లాలో ప్రస్తుత నెలకొన్న స్థితిగతులపై ఆరా తీశారు. శాంతిభద్రల పరిరక్షణ తీసుకుంటున్న చర్యలను వారు చర్చించారు.




